జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 11 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 7



## ప్రజావాణి లో వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- **మేయర్ పూనుకోలు నీరజ**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ కమిషనర్ తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుండి వచ్చిన వివిధ ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు.కొత్త మున్సిపల్ కార్యాలయం నార్త్ జోన్ బల్లేపల్లి నార్త్ జోనల్ కార్యాలయం సౌత్ జోన్ పాత మున్సిపల్ కార్యాలయం వెస్ట్ జోన్ జమలాపురం కేశవరావు పార్క్,ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలను స్వయంగా పరిశీలించి, సంబంధిత విభాగాధిపతులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని మేయర్ సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో, బాధ్యతతో వ్యవహరించాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో , ఇంజినీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, శానిటేషన్ అధికారులు,వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.






# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం మేరకు ప్రభుత్వ చర్యలు

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక 2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనాతో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.మంత్రి వర్యులు సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే.రామకృష్ణరావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ ఖమ్మం నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు ,ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి అన్నారు.ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు,

మిగతా 2 లో...

## అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయి పట్టివేత

- **వాహనాల తనిఖీలలో భాగంగా పట్టుకున్న ఎస్సై కూచిపూడి జగదీష్**



**తిరుమలాయపాలెం, నవంబర్ 10, ప్రజాజ్యోతి :** అక్రమ రవాణా ఏదైనా సరే తిరుమలాయపాలెం మండల కేంద్రం దాటాలంటే అక్రమార్కుల గుండెల్లో భయం పుట్టిస్తున్న తిరుమలయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని సంత రోడ్డు వద్ద ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా 100 గ్రాముల

మిగతా 2 లో...

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **వ్యతిరేక వార్తల పై చర్యలను వెంటనే చేపట్టాలి**
- **ధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణ సజావుగా జరగాలి**
- **వ్యతిరేక వార్తలు, గ్రీవెన్స్ పరిష్కారం, ధాన్య సేకరణ, వసతి గృహాల సందర్శన, ఎవ్రీ చైల్డ్ రీడ్స్, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, దిన పత్రికలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు

మిగతా 2 లో...

## గంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి...)

ఎండు గంజాయిని పట్టుకోవడం జరిగింది. ఎస్సై కూచిపూడి జగదీష్‌తెలిపిన వివరాల ప్రకారం సుబ్లేడు నుండి ఖమ్మం వైపు వెళుతున్న ఆటోను తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనబడటంతో ఆటో చెక్ చేయగా సుమారు 100 గ్రాముల ఎండు గంజాయి ప్యాకెట్టు దొరికినది. వారిని విచారించగా గుంజ మహేష్ తండ్రి కృష్ణ, గ్రామం మేడిదపల్లి, పప్పుల కళ్యాణ్ తండ్రి వెంకన్న, గ్రామం దమ్మాయిగూడెం అను వారిని అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి 100 గ్రాముల ఎండు గంజాయి, రెండు మొబైల్ ఫోన్స్, ఒక ఆటోని స్వాధీనం చేసుకొవడం జరిగింది అని, పై ఇద్దరికి గంజాయి సప్లై చేసే వ్యక్తి ఎవరు అని అడగగా పోలె పొంగు ఉపేందర్ తండ్రి వెంకన్న, గ్రామం సుబ్లేడ్ అని తెలిపినారు. పై ముగ్గురిపై కేసు నమోదు చేసి.. పప్పుల కళ్యాణ్, గుంజా మహేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని, యువతను తప్పుదారి పట్టిస్తున్న మాదకద్రవ్యాల విషయమై ప్రజలు అవగాహన కలిగి ఉండి ఏ సమాచారం తెలిసిన పోలీసు వారికి సహకరించి మాదకద్రవ్యాల నిర్మూలనకై సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి మండలంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ.



**కారేపల్లి, నవంబర్ 10, ప్రజాజ్యోతి :** మత్స్యశాఖ ఆధ్వర్యంలో సింగరేణి మండలం లోని చెరువులకు సోమవారం ప్రభుత్వ ఉచిత చేప పిల్లలను పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 40 చెరువులకు కలిపి 20 మత్స్య సొసైటీలు ఉండగా మొదటి విడతగా 16 సొసైటీలకు 7,56,378 చేప పిల్లలను అందజేసినట్లు మత్స్యశాఖ అసిస్టెంట్ అధికారి డి.సరిత తెలిపారు. రవ్వ, బోచ్చ, బంగారు తీగ రకం చేప పిల్లలను మత్స్య కమిటీలకు అందజేసినట్లు పేర్కొన్నారు. మిగతా నాలుగు సొసైటీలకు మరి కొద్ది రోజులలో చేప పిల్లలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ఎం. రవీంద్ర ప్రసాద్, మత్స్యశాఖ సిబ్బంది భాను ప్రసాద్, లక్ష్మణరావు,నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన షావెల్ ను ప్రారంభించిన సింగరేణి జిఎంలు శ్రీనివాస్, డివీఎస్ రాజు



**సత్తుపల్లి నవంబర్10(ప్రజా జ్యోతి)** సింగరేణి జలగం వెంగళరావు ఓసీ లో బేస్ వర్క్ షాప్ నందు రూ..4.51 కోట్ల రూపాయలు విలువ కలిగిన 6.5 క్యుబీక్ మీటర్లు సామర్థ్యం కలిగిన టాటా హిటాచి షావల్ ను ఓపెన్ క్యాస్ట్ ల జనరల్ మేనేజర్ డి వి ఎస్ సూర్యనారాయణ రాజు ముఖ్య అతిధి గా హాజరై,సత్తుపల్లి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తో కలసి సోమవారం ప్రారంభించినారు. తదుపరి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనరల్ మేనేజర్ మాట్లాడుతు సింగరేణి లొ 72 మిలియన్ టన్నుల బొగ్గు టార్గెట్ కు గాను, సింహభాగం బొగ్గు కేవలం సత్తుపల్లి నుండే ఉత్పత్తి అవుతుంది. కావున ఇటువంటి షావల్స్ జె వి ఆర్ ఒ సి కి చాలా అవసరం అని తెలిపారు. జె వి ఆర్ ఒ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ మాట్లాడుతూ ఇంత పెద్ద సామర్థ్యం కలిగిన యంత్రాలను వినియోగించడం వలన యాజమాన్యం నిర్దేశించిన టార్గెట్ ను త్వరగా చేరుకోవచ్చని అన్నారు. అదే విధంగా అతిధులు మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి ఎటువంటి తొందరపాటు లేకుండా రక్షణ సూత్రాలు పాటిస్తూ,రక్షణ తో కూడిన ఉత్పత్తి తీయాలని ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సూర్య నారాయణ రాజు, సూపరింటెండెంట్ అఫ్ మైన్స్ రాజేశ్వర రావు,ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాస రావు, మేనేజర్ ఆపరేషన్స్ కళ్యాణ్ రామ్, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాస్, యూనియన్ ప్రతినిధులు సముద్రాల సుధాకర్, నరసింహ రావు, నీలపాల రామారవు, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం మేరకు ప్రభుత్వ చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు.తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.సీఎస్ కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు.వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.రైతులతో పాటు కౌలు రైతులకు ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు లో ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రారంభం కావాలసిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు పెమెంట్ త్వరితగతిన వచ్చే విధంగా యంత్రాగం పని చేయాలని ఆదేశించారు. 1.3 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ అయినట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని,ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అధికారులు తన దృష్టికి తీసుకొని రావాలని,ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ త్వరగా జరగాలని, రైస్ మిల్లుల, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు గసంబంధించిన ప్రతి రోజు క్షేత్ర స్థాయి పురోగతి వివరాల రిపోర్టు రూపంలో అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్,పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీలత,జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ.అలీమ్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతం లోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణికి సంబంధించి వివిధ శాఖలకు సంబంధించి, ప్రజల నుండి 201 దరఖాస్తులకు పరిష్కారం పెండింగ్ లో ఉన్నాయని, యుద్ధప్రాతిపదికన వచ్చే శనివారం లోగా దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ అన్నారు.మంత్రుల నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి వివిధ శాఖల నుండి 152 దరఖాస్తులకు గాను, 21 దరఖాస్తులకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ అన్నారు. నిబంధనల మేరకు దరఖాస్తుల పరిష్కారం చేయాలని,ప్రభుత్వానికి పరిష్కారం కోసం నివేదించాల్సి ఉంటే నివేదించాలని, పరిష్కారం కాని వాటిని కారణం తెలుపుతూ తిరస్కరించాలని అన్నారు. సీఎం ప్రజావాణి కి సంబంధించి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం సహేతుకంగా, న్యాయబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.అధికారులు, సిబ్బంది హాజరు వారం వారం సమీక్ష చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ హాజరును గ్రూప్ లో పోస్ట్ చేస్తూ, హాజరు శాతంను సమీక్షించాలన్నారు.ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలు ను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి,నిబంధనల మేరకు, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతున్నది పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉంటే, అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కానిచో వెంటనే దృష్టికి తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ సందర్శనలో ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంత మేర రవాణా చేసింది, ఎంత మేర మిల్లర్లు దిగుబడి చేసుకుంది, ఎంతమేర ట్యాబ్ ఎంట్రీ ఎంత మేర జరిగింది పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల తనిఖీకి సంబంధించి చెక్ లిస్ట్ రూపొందించాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ గురుకులాల, పాఠశాలల సందర్శన చేయాలన్నారు. అధికారులు మధ్యాహ్న భోజనం అక్కడే చేయాలని భోజన నాణ్యత ను పరిశీలించాలని అన్నారు.పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అధికారులు ఈ దిశగా పర్యవేక్షణ చేయాలని,సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని అన్నారు.భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ ఎక్కువగా వున్న మండలాలకు సిబ్బందిని డిప్యుటేషన్ పంపి, వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. 1 నుండి 5వ తరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించడానికి ఎఫ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పిల్లల పురోగతిని యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలు, యాప్ లో ప్రతి బుధవారం నమోదుకు పర్యవేక్షించాలని, పిల్లల పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఎంత మంది పిల్లలు వర్డ్, లెటర్, వాక్యం స్థాయిలో ఉన్నది పరిశీలించి, ప్రతి పిల్లవాడు వాక్యం చదివే స్థాయికి చేరుకునేలా కార్యాచరణ చేయాలన్నారు.జిల్లాలో మిగులు రెండు పడకల ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు సంబంధించి జరిగిన నష్టం నివేదికలను సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలన్నారు.ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు సిసిఐ కేంద్రాల్లో పత్తి విక్రయానికి రైతు కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక కౌలు రైతులు మద్దతు ధరకు సిసిఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించుకోవడానికి అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళారుల బెడద లేకుండా సాగుచేసిన పత్తిని కౌలు రైతులు మద్దతు ధరకు విక్రయానికి చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ అన్నారు.సిసిఐ కేంద్రాల్లో పత్తి విక్రయానికి కౌలు రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద వివరాలు నమోదు చేసుకొని,అనంతరం సిసిఐ కేంద్రాల్లో విక్రయించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్



**పాలేరు ఆర్.సి నవంబర్ 10 ప్రజాజ్యోతి** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరు గ్రామవాసి దాసరి వెంకన్న-రజిని గార్ల కూతురు లావణ్య -వంశీకృష్ణ నూతన దంపతులను మాజీ మంత్రివర్యులు సంభాని చంద్రశేఖర్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి అక్షంతలు వేశారు. ఈకార్యక్రమంలో మహమ్మద్ హఫీజ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మంచా నాయక్, బోలి కొండ శీను, అంతోటి వెంకన్న, బెల్లంకొండ కిరణ్, కన్నెబోయిన నాగేశ్వరావు, వసుగుల ధామల్ల పాపారావు సైదా నాయకు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.

- హౌసింగ్ ఏఈ నాగేంద్రబాబు



**కారేపల్లి,నవంబర్ 10, ప్రజాజ్యోతి :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ధరావత్ నాగేంద్ర బాబు తెలిపారు. సింగరేణి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదటి విడత మండల వ్యాప్తంగా 700 ఇండ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. వాటిల్లో 1502 ఇండ్లకు స్లాబ్లు పూర్తి కాగా, 642 ఇండ్లు బేస్మెంట్ లెవెల్, 312 ఇండ్లు గోడల లెవెల్ పూర్తి చేసుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 2వ విడుతలో ఐటిడిఏ ద్వారా 294 ఇండ్లు మంజూరైనట్లు వెల్లడించారు. అందుకు సంబంధించిన లబ్ధిదారుల అర్హుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 90 రోజుల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేసి చివరి బిల్లులు తీసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

## వాసంశెట్టి నరసింహయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**పాలేరు ఆర్.సి నవంబర్ 10 ప్రజాజ్యోతి:** కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వాసంశెట్టి నరసింహయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసింహయ్య పార్దేవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1962 నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నరసింహయ్య మృతి కాంగ్రెస్ కి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జూకూరి గోపాలరావు, మాజీ ఎంపీపీ ఎడవల్లి ముత్తయ్య, చాట్ల పరుశురాం, బానోతు రామ్ కుమార్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మృతులకు సంతాపం తెలిపిన మండల ప్రముఖులు





**కారేపల్లి, నవంబర్ 10, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి (బీసీ కాలనీ )కి చెందిన జగ్గాని రాజు గుండెపోటుతో, జవ్వాజి ధనలక్ష్మి అనారోగ్యంతో వీరిరువురు సోమవారం మృతి చెందినారు. వీరి పార్థివ దేహాలకు మండల ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, పెద్దబోయిన ఉమాశంకర్, రావూరి శ్రీనివాసరావు, భానోత్ దేవల నాయక్, అడప పుల్లారావు, తోటకూరి శ్రీనివాసరావు, మండే పూడి సత్యనారాయణ, ఎం డి హనీఫ్, షేక్ మజీద్ పాషా,( షేర్) పాలిక లింగయ్య కుటుంబ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ లాభసాటి పంట

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ఆయిల్ పామ్ పంట సాగుపై సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఆయిల్ పామ్ సాగు లాభసాటి పంట అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఖమ్మం జిల్లా ఉద్యానవన, సహకార శాఖ,తెలంగాణ ఆయిల్ ఫెడ్,గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆధునికీకరణ, మారుతున్న సాంకేతిక ను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయాన్ని దృఢంగా,లాభదాయకంగా మార్చే అవగాహన రైతులకు కల్పించాలన్నారు. రైతులు వరి,వరి నుండి పత్తి, మిర్చి, కూరగాయలు సాగు చేస్తున్నట్లు, ప్రకృతి వైపరిత్యాలు,ఆకాలవర్షాలు,కోతులు,చీడపీడల సమస్యలతో నష్టాల పాలు అవుతున్నారని అన్నారు. వైవిధ్య పంటల వైపు రైతులు మళ్లడానికి చాలా ఆలోచన చేస్తారన్నారు.నష్టం ఎట్టి పరిస్థితుల్లో సంభవించడానికి ఆస్కారం లేని పంట ఆయిల్ పామ్ అని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు అధిక లాభాలు కల్గిస్తుందని అన్నారు.ఆయిల్ పామ్ దిగుబడి ఎక్కువగా వస్తుందని, మార్కెట్ లో డిమాండ్ ఉండి, మంచి రేటు వస్తుందని, సమస్యలు తక్కువగా వుంటాయని, లేబర్ ఖర్చు తక్కువని అన్నారు. ఒకసారి పంట వేస్తే 30 సవత్సరాల పాటు కల్పతరువులా దిగుబడి ఇస్తుందని అన్నారు.దేశంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ఆయిల్ పామ్ ఆవశ్యకత ఉంటే, ప్రస్తుతం 2 నుండి 3 లక్షల మెట్రిక్ టన్నుల సాగు మాత్రమే జరుగుతుందన్నారు. ఇతర దేశాల నుండి ఆయిల్ పామ్ దిగుమతికి ఏటా 70 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అదే పంట డిమాండ్ ను బట్టి మన దగ్గరే సాగుచేస్తే, దేశం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అన్నారు.రాను రాను ఆయిల్ వినియోగం రోజు రోజుకు పెరుగుతుందని, డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ సాగు మంచి ఆదాయం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు వైరా నియోజకవర్గంలో చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారని, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల్లో కొంత వెనుకబడి ఉందని తెలిపారు. వరి నుండి ఆయిల్ పామ్ సాగుకు వెళ్లే విధంగా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ ఇస్తుందని, డ్రిప్, ఏడాదిపాటు నిర్వహణకు సహకరిస్తుందని కలెక్టర్ అన్నారు.దిగుబడి 4వ సంవత్సరం నుండి వస్తుందని, అప్పటి వరకు అంతరపంటల ద్వారా ఆదాయం పొందవచ్చని అన్నారు. సాగులో సమస్యలు పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.జిల్లాకు ఈ సంవత్సరం 14500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని ప్రభుత్వం ఇచ్చిందని, ఇప్పటికే 7 వేల పైచిలుకు లక్ష్యం సాధించినట్లు అన్నారు. ప్రతి సహకార సంఘ డైరెక్టర్ 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించాలని,రైతులను చైతన్య పరచి, లాభసాటి ఆయిల్ పామ్ పంట వేసేలా ప్రోత్సహించాలని అన్నారు.కార్యక్రమంలో అధికారులు ఆయిల్ పామ్ సాగు విశిష్టతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్,వ్యవసాయ సహకార సంఘాల డైరెక్టర్లు,ఉద్యానవన,సహకార శాఖల అధికారులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



**పాలేరు ఆర్.సి నవంబర్ 10 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరు గ్రామవాసి దాసరి వెంకన్న-రజిని గార్లు కూతురు లావణ్య -వంశీ కృష్ణ నూతన దంపతులను వివాహ వేడుకకు హాజరైన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ నాయకులు మల్లిడి వెంకన్న,మాజీ సర్పంచ్ లు బానోత్ కిషన్ నాయక్,రాయవరపు స్వాతి-రమేష్,కుంభం రామ -కిరణ్ రెడ్డి సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ,ఎస్సీ సెల్ గోపే రాము, గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి బాలకృష్ణ, వడ్త్యా సైదులు, శీలం శంకర్ ,బకతట్ల ఉప్పయ్య బులికొండ వెంకన్న, మక్కపల్లి రామకృష్ణ,యాకుబ్ పాషా,నరసయ్య బారి రమేష్,బులికొండ శ్రీకాంత్, రెడ్డిమల్ల సంమంత్ రావు, జగిత్యా నాయక్, వడ్త్యా రాజేష్, ఉదయ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భరతనాట్యంలో మొదటి బహుమతి సాధించిన నిధిశ్రీ నందనను అభినందించిన హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక భద్రశైల డ్యాన్స్ కాంపిటీషన్ -2025 ను పాల్వంచ పట్టణం కేటీపీఎస్ కాలనీలోని సీతారామ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది తరలివచ్చి నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. కైరాలి నాట్య నిలయం అశోక్ కుమార్ శిష్యురాలు ఖమ్మం హార్వెస్ట్ టెండర్ రూట్ స్కూల్ చెందిన చిన్నారి నిధి శ్రీ నందన నిర్వహించిన నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు భరతనాట్యం కేటగిరిలో ఫస్ట్ ప్రైజ్ గెలుచుకుంది. నిర్వహకులు రాందేవ్ రామ్ నిధిశ్రీనందన కు ప్రశంసాపత్రంతో పాటు మెమోంటో ను బహుకరించారు. ఈ సందర్భంగా హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం రవిమారుతి,పార్వతిరెడ్డి చిన్నారి నిధిశ్రీ నందనను అభినందించారు.తెలంగాణలోని హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు,విజయవాడ,శ్రీకాకుళంరాజమండ్రి తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చిన కళాకారులు పోటీలలో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. మన ఖమ్మం జిల్లా చిన్నారి ప్రధమ బహుమతి పొందడం విశేషం అన్నారు.

## సౌత్ ఇండియా కరాటే పోటీలలో ప్రతిభ చాటిన త్రివేణి విద్యార్థులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక 9వ తారీఖు వరంగల్ నగరంలో ని కీర్తి గార్డెన్స్ లో జరిగిన సౌత్ ఇండియా డబ్ల్యు ఎఫ్ ఎస్ కే ఓ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో త్రివేణి పాఠశాలకు చెందిన కీర్తన కట ఈవెంట్ లో మొదటి స్థానం, స్టాలిన్ కుమితే ఈవెంట్ లో మొదటి స్థానం మరియు కట ఈవెంట్ లో ద్వితీయ స్థానం, చరిత్ జోయల్ కటా ఈవెంట్లో ద్వితీయ స్థానం సాధించారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కర్య్కులర్,కోకర్య్కులర్ విషయాలలో తమ ప్రతిభ కనబరిచి ఎల్లప్పుడు ఉత్తమ ఫలితాలతో ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు కరాటే మాస్టర్ వీరన్న,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంస్థ అభ్యున్నతికి పనిచేసే అధికారులకు ఘన సన్మానం

- ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్




**సత్తుపల్లి నవంబర్10(ప్రజా జ్యోతి )** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు బదిలీపై కొత్తగూడెం ఏరియా వీ.కే ఓసి ప్రాజెక్ట్ కు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా వెళ్తున్న సందర్భంగా మరియు అదేవిధంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ ను ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభ్యున్నతికి కార్మిక వర్గంతో కలిసిమెలిసి ఉత్పత్తి , ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించిన టువంటి ఆఫీసర్ నరసింహారావు అని కొనియాడారు. సింగరేణి సంస్థ సత్తుపల్లిలో ప్రప్రదమంగా నిర్వహించినటువంటి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కీలకపాత్ర పోషించిన టువంటి నరసింహారావు ని అభినందించారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్స రానికి నిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి మరియు సత్తుపల్లి కిష్టారం ఓసి కి నిర్దేశించిన టువంటి ఉత్పత్తి లక్ష్యం 28 లక్షల ఉత్పత్తి , రవాణాకు ఐఎన్టియుసి యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది అని తెలియజేస్తూ కిష్టారం ఓసి అధికారులు,ఉద్యోగుల సహాయ సహకారాలతో ఉత్పత్తి సాధనకు కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు అఫ్రోజ్ , రాజశేఖర్,గాడల రాజశేఖర్ అవునూరీ రాజేశ్వరరావు, సందిరి శ్రీనివాస్,సంపత్, రాజశేఖర్,ఎం.డి అప్రోచ్, హేమంత్,మేడిపల్లి శ్రీనివాస్,రంగనేని శ్రీనాథ్ వామనమూర్తి,నజీర్, గుడిపల్లి శ్రీనివాస్, సుక్రు, కేడం కోటేశ్వర్ యాకూబ్, బొక్క శ్రీనివాస్,హమీద్, బాజీ ,సాహెబ్, మాలోత్ శంకర్,డి.ఎల్.ఆర్ కార్మిక సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## త్రివేణి లో ప్రముఖ రచయిత అందెశ్రీకి నివాళులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సోమవారం తెల్లవారుజామున మరణించిన ప్రముఖ రచయిత అందేశ్రీకి త్రివేణి యాజమాన్యం మరియు విద్యార్థులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతి తెలియజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అందెశ్రీ అసలు పేరు అందఎల్లయ్య.ఆయన 1961 జులై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జన్మించారు. గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానం ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.మాయమైపోతున్నడమ్మా' గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించిన విషయం తెలిసిందే.ఆయనకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి పురస్కారం అందించింది అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్,మాట్లాడుతూ ఆశు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట.2006లో గంగ సినిమాకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ వరించింది. 2015లో దాశరథి సాహితీ పురస్కారం,రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం అందుకున్నారు.2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరధీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లభించింది. అందెశ్రీ లోకానాయక్ పురస్కారాన్ని అందుకున్నారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు, సి ఆర్ ఓ మురళీకృష్ణ,వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రవన్న స్థూపం దగ్గర జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలు, పూలదండలు తొలగించడం హేయమైన చర్య

- ఖండించిన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్



**తిరుమలాయపాలెం, నవంబర్ 10, ప్రజా జ్యోతి :** కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) విద్యార్థి దశలోనే విప్లవ రాజకీయాల బాట పట్టాడు. అప్పటినుండి తను అమరుడయ్యేవరకు సుమారు నాల్గున్నర దశాబ్దాలు అజ్ఞాత జీవితాన్ని గడూపుతూ విప్లవోద్యమానికీ అంకితమైనాడు. ఆయన ఆదివాసీల గుండె దరువు. పేదవాళ్ల పోరు కేక. ఉద్యమాల గర్జనై, ఉప్పెనై నిలిచినోడు. ఊపిరి ఆగిపోతున్నా, ఉద్యమాల ఊసులు అడిగి చిరునవ్వును చిందించినోడు, ఆయన త్యాగాల గని, ఆదర్శవంతమైన మనిషి. ఎన్ని తరాలు గడిచినా మరిచిపోని చరిత్ర ఆయనది. రవన్నసిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీలోనూ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగానూ, కొనసాగుతూ 2016 మార్చి 9న అమరుడైనాడు. మా రాష్ట్ర కమిటీ అమరవీరుల వర్ధంతి వారోత్సవాలకు ఇచ్చిన పిలుపులోభాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న పిండిప్రోలు గ్రామంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, రవన్న స్థూపం దగ్గర వర్ధంతి సభ నిర్వహించింది. ఈ సందర్భంగా ఎర్రజెండాను ఆవిష్కరించి తోరణాలు కట్టి, పూలదండలతో విగ్రహానికి నివాళులర్పించడం జరిగింది. పిండిప్రోలు ప్రాంత ప్రజానీకం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యకర్తలు, నాయకత్వం పాల్గొని కామ్రేడ్ రవన్నకు జోహార్లు అర్పించారు. ఇది జరిగిన రెండు గంటల వ్యవధిలోనే వాటన్నింటినీ మాస్ లైన్ పార్టీ నాయకత్వం తొలగించినది. ఇది ఏమి నైతికత? ఏమి ప్రజాస్వామ్యం? ఈ చర్యను ఖండించవలసిందిగా ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు మేము విజ్ఞప్తి చేస్తున్నాం. మాస్ లైన్ పార్టీ కామ్రేడ్స్ కూడా ఇది ప్రజాస్వామిక పద్ధతేనా ఆలోచించండి. జెండాలు, తోరణాలు తొలగించినంత మాత్రాన ఆయన ఆశయాలను, ఆయన ప్రయాణించిన ప్రజాయుద్ధ పంథాను ప్రజల గుండెల్లో నుంచి తొలగించగలుగుతారా? ఎన్ని తరాలు గడిచినా మరిచిపోని ఆయన విప్లవ చరిత్రను జెండాలు, తోరణాలు తొలగించినంతమాత్రాన భావితరాలకు ఆయన మార్గదర్శకాన్ని అందనివ్వకుండా చేయగలరా? ఆలోచించండి. ఇలాంటి చర్యలు మాస్ లైన్ పార్టీకి కి కూడా ఉపయోగం ఉండదు. భవిష్యత్తులో ఇలాంటి వాటికి స్వస్తిపలకండి అని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ తెలియజేశారు.

## స్వర్గీయ బొల్లి కొండ. వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సంభాని చంద్రశేఖర్



**పాలేరు ఆర్.సి నవంబర్ 10 ప్రజా జ్యోతి** పాలేరు నియోజవర్గం కూసుమంచి మండలం చేగోమ్మ గ్రామం కూసుమంచి మండల మాజీ ఎంపీపీ బొల్లి కొండ పుష్పలత మామగారు బొల్లికొండ శీను తండ్రి అయినటువంటి బొల్లి కొండ వెంకన్న చిత్రపటానికి రాష్ట్ర మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హఫీజ్, బెల్లంకొండ శరత్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, మాజీ సర్పంచ్ నర్రా సీతారాములు, బోల్లికొండ శీను, చీమల దారి సీతారాములు, అంతోటి వెంకన్న, గంగయ్య, వసుగుల రామారావు, మంచి నాయక్, సైదా నాయక్ పాల్గొని నివాళులు అర్పించారు.

## బంగారు పతకం సాధించిన కొమరం రామ్ చరణ్

- క్రీడల అధికారి తుంబూరు సునీల్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక 9.11.2025 న హైదరాబాదు లో జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ సబ్ జూనియర్ మీట్ నందు సర్దార్ పటేల్ స్టేడియం నందు శిక్షణ పొందుతున్న కొమరం రామ్ చరణ్ బంగారు పతకం సాధించటం జరిగింది. ఆ క్రీడాకారుని ని జిల్లా యువజన,క్రీడల అధికారి తుంబూరు సునీల్ ఆర్చరీ అసోసియేషన్ సెక్రటరీ పుట్టా శంకరయ్య అభినందించినారు. ఈ కార్యక్రమంలో కోచ్ శ్రీ.నగేష్ పాల్గొన్నారు.

## వాసంశెట్టి నరసింహయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు సంభాని చంద్రశేఖర్

**పాలేరు ఆర్.సి నవంబర్ 10 ప్రజాజ్యోతి** పాలేరు నియోజవర్గం కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామం మాజీ సర్పంచ్ వాసంశెట్టి నరసింహయ్య పార్థవ దేహానికి రాష్ట్రమాజీ మంత్రివర్యులు సంభాని చంద్రశేఖర్ నివాళులర్పించి వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హఫీజ్, బెల్లంకొండ శరత్, బోల్లికొండ శీను, బుస మాధవరెడ్డి, అంతోటి వెంకన్న ,గంగయ్య, వసుగుల రామారావు, మంచి నాయక్, సైదా నాయక్ పాల్గొని నివాళులు అర్పించారు.



# జూనియర్ నేషనల్ వాలీబాల్ కు అర్హత సాధించిన అక్షయ్ కుమార్.



**తల్లాడ, నవంబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్):** అండర్ 19 జూనియర్ నేషనల్ వాలీబాల్ కు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సంగసాని అక్షయ్ కుమార్ అర్హత సాధించాడు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి ఉత్తర్వులు అందాయి. ఈనెల 11నుండి15 వరకు మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో జరుగుచున్న నేషనల్ వైడ్ అండర్ 19 వాలీబాల్ టోర్నమెంట్స్ అండ్ సెలక్షన్స్ లో పాల్గొనడానికి అర్హత సాధించాడు. 2023లో జరిగిన సబ్ జూనియర్స్ వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కూడా తెలంగాణ టీం తరపున ఆడడం జరిగింది. వరుసగా (సబ్ జూనియర్స్ కు, జూనియర్స్ కు )రెండవసారి అర్హత సాధించడంపై కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.అక్షయ్ కుమార్ 1వ తరగతి నుండి 10 తరగతి వరకు లూర్ధుమాత హై స్కూల్ నందు చదివి 9.తో ఉత్తీర్ణత సాధించి,ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 458/470 . తల్లాడ మండల స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ఖమ్మం నందు విద్యను అభ్యసిస్తున్నాడు. చిన్ననాటి నుంచి వాలీబాల్ మీద మక్కువ పెంచుకొనుట చూచిన తండ్రి శ్రీనివాస్, చదువుతోపాటు, స్పోర్ట్స్ లో ప్రావీణ్యత సాధించే దిశగా కుమారుణ్ణి ప్రోత్సహించాడు. వాలీబాల్ లో ప్రవీణత సాధించి, ఈ మేరకు అర్హత సాధించాడు. చిన్న వయసులోనే, నేషనల్ స్థాయికి అర్హత సాధించిన అక్షయ్ కుమార్ ని శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపల్ గారు అభినందించారు. తల్లాడ మండల వాలీబాల్ క్లబ్ అధ్యక్షులు ధరావత్ కృష్ణ, గరిడేపల్లి వెంకటేశ్వరరావు, రోబో, శ్రీకాంత్, సైదులు తదితరులు అక్షయ్ కుమార్ ని అభినందించారు.

# అక్షయ్ ను సన్మానించిన కృష్ణ, మాజీ మండల కో ఆప్షన్ ఈసూబ్, సైదులు..





**తల్లాడ, నవంబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్):** అండర్ 19 జూనియర్ నేషనల్ వాలీబాల్ కు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సంగసాని అక్షయ్ కుమార్ అర్హత సాధించాడు.ఆ మేరకు తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి ఉత్తర్వులు అందాయి. ఈనెల 11 నుండి 15 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరుగుచున్న నేషనల్ వైడ్ అండర్ 19 వాలీబాల్ టోర్నమెంట్స్ అండ్ సెలక్షన్స్ లో పాల్గొనడానికి అర్హత సాధించాడు. ఈ సందర్భంగా అక్షయను వాలీబాల్ తల్లాడ క్లబ్ అధ్యక్షులు ధారావత్ కృష్ణ, మాజీ మండల కో ఆప్షన్ షేక్ ఈసూబ్, సీనియర్ క్రీడాకారుడు మొక్కా సైదులు శాలువాలతో సన్మానించారు. వాలీబాల్ లో ప్రావీణ్యత సాధించి, ఈ మేరకు అర్హత సాధించాడు.చిన్న వయసులోనే,నేషనల్ స్థాయికి అర్హత సాధించిన అక్షయ్ కుమార్ ని శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక సిబ్బంది ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో వాలీబాల్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర రావు జివిఆర్, వాలీబాల్ క్రీడాభిమాని షేక్ యూసుఫ్,వాలీబాల్ సీనియర్ క్రీడాకారుడు మొక్కా సైదులు,సరికొండ కస్తూరి రాజు,శ్రీకాంత్ ఉపేందర్ సంపత్,కృష్ణ,( బాహుబలి, )రోబో, తంబి,ఉపేందర్, నాగ, మోషే, మనోజ్, కృష్ణ, సూరీ, యాసిన్, సత్తి చక్రి అరుణ్తదితరులు అక్షయ్ కుమార్ ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు .

# ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

- **స్త్రీ పురుష సమానత్వం పై పోరాడాలి పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి వై జానకి**




**తిరుమలాయపాలెం, నవంబర్ 10, ప్రజా జ్యోతి :** ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు జయప్రదం కొరకు తిరుమలయపాలెం మండలంలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీలో జిల్లా అధ్యక్షురాలు పరకాల లక్ష్మీ అధ్యక్షతన సంఘం జిల్లా కార్యదర్శి వై జానకి పాల్గొని మాట్లాడుతూ ఈనెల 16వ తారీఖు నాడు జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు మండలంలో జరుపుతాయని క్లాసులకు జిల్లా నలుమూలల నుంచి మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమాజంలో స్త్రీలు సగభాగం సంస్కృతిక రంగంలో విద్య, వైద్యం మౌలికమైన అంశాలలొ పురుషులతో పోటీపడి పని చేస్తున్నారని మహిళలపై అనేక దాడులు కొనసాగుతున్న కూడా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని స్త్రీలను అంగడిలో సరుకులా చూస్తున్నారని ఇటువంటి తరుణంలో అనేక మహిళా పోరాటాలు చేసి తమ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. చట్టసభలలో స్త్రీలకు 33% రిజర్వేషన్లు ఉన్నప్పటికీ స్త్రీలను గౌరవం లేకుండా అందాల పోటీలతోని మహిళలను కించపరిచే విధంగా చిత్రీకరిస్తున్నారని వారు దుయ్యబట్టారు. ఇటువంటి తరుణంలో మహిళలను చైతన్య పరిచి రాజకీయ రంగంలోకి తీసుకురావాలని జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయటం జరిగిందని ఈ శిక్షణ తరగతులను మహిళ లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బింగి సుధ, కల్పన, సంగమ్మ, కళావతి,, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఒకే ప్రెస్ క్లబ్ తో ఐక్యంగా ముందుకు సాగుతాం!!

- **ఎప్పటికీ ప్రజాసమస్యలపైనే మా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పోరాటం.!**
- **ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై మాటల దాడులు సహించం!!**
- **ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ.**

**తిరుమలాయపాలెం, నవంబర్ 10, ప్రజా జ్యోతి :** కుటుంబంలో వచ్చిన విధంగానే మా ప్రెస్ క్లబ్ కుటుంబంలో కూడా చిన్న చిన్న మనస్పర్ధల వల్ల కొంత అభిప్రాయ బేధాల దూరం వచ్చింది తప్పా, ప్రెస్ క్లబ్ కమిటీలో ఉన్న మిత్రులమందరం ఎప్పటికీ దూరం కామని తిరుమలాయపాలెం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ తెలిపారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు అధ్యక్షతన మండల కేంద్రంలో కమిటీ సభ్యుల విస్తృత స్థాయి సమావేశం సోమవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, గత వారం రోజుల క్రితం సభ్యుల మధ్య ఏర్పడ్డ చిన్నచిన్న అభిప్రాయ పేదలపై సమగ్రమైన చర్చ జరిపామని, కుటుంబంలో వచ్చిన విధంగానే మా ప్రెస్ క్లబ్ కుటుంబంలో చిన్న చిన్న బెద అబిప్రాయల దూరం వచ్చింది తప్పా, ప్రెస్ క్లబ్ కమిటీలో ఉన్న మిత్రులమందరం ఎప్పటికీ దూరం కామని సత్యనారాయణ తెలిపారు. ఇటీవల ప్రెస్ క్లబ్ నుంచి తొలగించిన ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ, సలహాదారుడు మేకల నాగరాజు, గోవింద వెంకట్ లను కొందరి మనస్పర్ధాల వల్ల వల్ల తొలగించామని,తిరిగి కమిటీ సభ్యుల నిర్ణయంతో వారిని ప్రెస్ క్లబ్ లోకి తీసుకున్నామని సత్యనారాయణ తెలిపారు. కమిటీలో అందరం ఐక్యంగా ముందుకు సాగాలని సభ్యులంతా ఏకగ్రీవంగా నిర్ణయించామని, ఇటీవల విలీనమైన ప్రెస్ క్లబ్ సభ్యులను సైతం కలుపుకొని తిరుమలాయపాలెం మండలంలో ఒకటే ప్రెస్ క్లబ్ గా ముందుకు సాగాలని సమావేశంలో తీర్మానించామని ఆయన ఆయన తెలిపారు. ఎప్పటికీ ప్రజాసమస్యలపైనే మా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పోరాటం ఉంటుందని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై మాటల దాడులు చేస్తే సహించమని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి పొందాల్సిన సౌకర్యాలు, పథకాలను సాధించేందుకు అందరం ఐక్యంగా ముందుకు సాగుతామని అన్నారు.

# హై కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ



**మధిర, ప్రజా జ్యోతి :** మధిర టివిఎం పాఠశాలలో ఈ నెల 12 13వ తేదీలు నుండి జరగనున్న ఖమ్మం జిల్లా స్థాయి పాఠశాలల వాలీబాల్ క్రీడా పోటీలకు సంబంధించిన వాలీబాల్ పోల్స్, వాలీబాల్స్‌తో పాటు విజేతలకు మెమెంటోల ను స్థానిక హై కేర్ హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి లు సోమవారం నిర్వాహకులకు అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీల్లో ఖమ్మం జిల్లాలోని 21 మండలాల నుండి అండర్–14, అండర్–17 బాల, బాలికల విభాగాల్లో సుమారు 800 మంది విద్యార్థులు, 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని తెలిపారు. హై కేర్ హాస్పిటల్స్ క్రీడాభివృద్ధికి చేసిన సహకారాని కి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, సి. హెచ్. శ్రీహరి, మధిర మండల వ్యాయామ ఉపాధ్యాయులు వై. చిన్ని, జి. నరసింహారావు, బి. చైతన్య, డాక్టర్ వై. కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జోనల్ క్రీడల్లో ప్రతిభ చూపిన గురుకుల విద్యార్థులు.



**కారేపల్లి, నవంబర్ 10, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలో కారేపల్లి శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న సాంఘీగ సంక్షేమ గురుకుల విద్యార్థులు జోనల్ స్థాయిలో క్రీడల్లో ప్రతిభ చాటారు. కారేపల్లిలో నిర్వహిస్తున్న జోనల్ క్రీడలు ,సోమవారం ముగిశాయి. ఈక్రీడల్లో గురుకుల విద్యార్థులు 30 మెడల్ సాధించి సత్తాచాటినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కందాల లిల్లీ తెలిపారు. 30 మెడల్స్‌లో గోల్డ్`11, సిల్వర్`14, బ్రాంజ్ మెడల్స్`5 తమ విద్యార్థులు సాధించనట్లు తెలిపారు. అండర్`17,19 విభాగాలలో అథెలిటిక్ ఓవరాల్ చాంపియన్ అండర్`19లో అథెలిటిక్ వ్యక్తిగత చాంపీయన్, అండర్`17 హ్యాండ్ బాల్ పోటీలో ప్రథమ, అండర్`14 విభాగం చెస్ పోటీలో ద్వితీయ బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన టౌన్ ఏసీపీ రమణమూర్తి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి సందర్శించారు.పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసీపీ స్టేషన్ నిర్వహణ,పోలీసుల పనితీరు,సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,సీసీటీఎన్ఎస్ అప్లోడ్,జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు.పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు.పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

## తెలంగాణ గీతం గేయ రచయిత ప్రముఖ కవి అందెశ్రీ కి ఘన నివాళులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సోమవారం ప్రజా కవి,రచయిత, తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత తెలంగాణ అందెశ్రీ అకాల మరణం చెందడం పట్ల ఖమ్మం జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ పీపుల్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో సాంస్కృతికంగా ఆయన చేసిన కృషి మరువలేనిది తన రచనల ద్వారా పాట ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్యం చేసినటువంటి ఒక గొప్ప వ్యక్తి ఆయన జీవితమంతా పీడిత ప్రజల కోసం సమ సమాజం కోసం నిస్వార్ధంగా పోరాడాడు తెలంగాణలోని ప్రతి పల్లెను తట్టి లేపిన జై జై హే తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన ఎప్పటికీ ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పీపుల్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జేఏసీ చైర్మన్ బిచ్చల తిరుమల రావు,పౌర హక్కుల సంఘం నాయకులు విప్లవ కుమార్, ప్రముఖ న్యాయ వాది మేకల సుగుణ రావు,సామాజిక ఉద్యమకారులు గుంతేటి వీరభద్రం, తొలి దశ ఉద్యమకారులు విద్యాసాగర్,స్పర్శ భాస్కర్, ముల్క సురేష్,బత్తుల సోమయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు, ప్రముఖ కవి డాక్టర్ సీతారాం, మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ,తెలంగాణ జర్నలిస్ట్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి, నాయకులు లింగన్న,కే.వి,తెలంగాణ ఉద్యమకారులు స్వర్ణ సుబ్బా రావు,నరేందర్,లింగాల రవికుమార్, టీఎస్జీవోస్ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ చారి,విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు జి. నరేందర్ కార్మిక సంఘం శ్రీను రాజు,కళాకారులు,పాగి వెంకన్న,పమ్మి రవి, బొమ్మెర ముత్యం గురువయ్య,జాను,నాగేశ్వరరావు,రమణ,అబ్దుల్ రహమాన్, ఆజాద్, మస్తాన్,సురేష్, తదితరులు అందెశ్రీ కి నివాళులర్పించారు.

## తహసిల్దార్ కు తన గోడు వెల్లబోసుకున్న ఓ రైతు...

- భూమి కబ్జా ప్రజావాణిలో దరఖాస్తు చేసిన రైతు..




**కల్లూరు నవంబర్ 10 ప్రజా జ్యోతి** మాగాణి భూమిని కబ్జా చేశారు నాకు న్యాయం చేయాలంటూ కల్లూరు ప్రజావాణిలో తహసిల్దార్ పులి సాంబశివుడు కు వినతి పత్రం ద్వారా తన గోడు వెల్లబుచ్చిన ఓ రైతు. సోమవారం కల్లూరు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో రోజు రోజుకు దరఖాస్తులు భూ సమస్యల వెల్లువ కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని గంగ దేవ బోయినపల్లి గ్రామానికి చెందిన శీలం కృష్ణారెడ్డి కి సంబంధించిన ఎకరం 30 కుంటల భూమిని కబ్జా గురైందని తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తోడబుట్టిన తమ్ముళ్లు సైతం కాల క్రమంలో వాగులో పోయిన 20 గుంటల భూమిని తమ పేరు పట్టాగా మార్చుకొని నాకున్న చేనులో బావితో సహా మాగాణి ని నాదే అంటూ అక్రమంగా ఆక్రమించి మరొక 20 కుంటల భూమిని ఎక్కించుకొని మరొక ఎకరం పొలాన్ని రైతు సాగు చేస్తున్న పొలం సైతం అక్రమంగా అప్పటి తహసిల్దార్ వద్ద ధరణిలో అకస్మాత్తుగా జరిగిన పరిమాణాలలో నా ఎకరం పొలాన్ని తన పేరన పట్టా పుస్తకంలో ఎక్కించుకొని రైతుబంధువును అక్రమంగా ఇప్పటివరకు రైతు భరోసా తో ప్రభుత్వ సొమ్మును స్వాహా చేస్తూ నా స్వాధీనంలో ఉన్న భూమిని సైతం కన్నేసి రైతు భరోసాను మింగుతూ నాకు ద్రోహం చేస్తూ పలుమార్లు సంబంధిత అధికారులకు దరఖాస్తులు పెట్టిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించారని ఇప్పటికైనా నాకు న్యాయం చేయాలంటూ కల్లూరు తహసిల్దార్ కు దరఖాస్తు చేసిన సంఘటన ప్రజావాణిలో చోటు చేసుకుంది. ఇట్టి విషయంపై తగు చర్యలు తీసుకుంటామని కల్లూరు తహసిల్దార్ తెలపడంతో ఆ రైతు న్యాయం జరుగుతుందని ఎదురుచూస్తున్నారు.

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆవరణ లో లో సిసిఐ పత్తి కొనుగోలు చేయాలి

- సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి
- కిసాన్ కపాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు
- పత్తి రైతులకు మద్దతు ధర లభించే విధంగా మంత్రులు భాధ్యత వహించాలి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వ్యవసాయ మార్కెట్ ఎదుట ఆందోళన



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక వ్యవసాయ మార్కెట్లు ఆవరణంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు చేయాలని, సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి, కిసాన్ కఫాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఎదుట రైతులు ఆందోళన చేశారు. అనంతరం పత్తి మార్కెట్లో కొనుగోలను రైతు సంఘం బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు మూలంగా పత్తి పంట పొలాల్లో వర్షం నీరు నిల్వ ఉండి మొక్కలు వేర్లు నీరు చిచ్చు పడి, ఆకులు రాలి, కాయలు నల్లబారి పంట దిగుబడి మూడవ వంతు కి పడిపోయింది అని అన్నారు.అరకొరగా రైతు చేతికి వచ్చిన పత్తి కూడా సిసిఐ కఠిన నిబంధనలు పెట్టి కొనుగోలు చేయడం లేదని అన్నారు, ఖమ్మం జిల్లాలో సిసిఐ ఎనిమిది జిన్నింగ్ మిల్లులు వద్ద కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసి ఇరవై రోజుల దాటినా పదిహేను వేల క్వింటాళ్ల లోపు మాత్రమే కొనుగోలు చేశారు అని అన్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో నవంబర్ 1 నుంచి ప్రతి రోజు పది నుంచి పన్నెండు వేల క్వింటాళ్ల ప్రైవేటు ట్రెడర్స్ కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ తీసుకువచ్చి, కఠిన నిబంధనలు విధించి పత్తి రైతులను గోస పెడుతున్నారని అన్నారు, కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ లో అనేక టెక్నికల్ సమస్యలు తలెత్తి అగచాట్లు పడుతున్నారు అని అన్నారు, కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు, తేమశాతం నిబంధనలు , ఎకరాకు ఏడు క్వింటాళ్ల కొనుగోలు నిబంధన,నాణ్యత ప్రమాణాలు సడలించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ 8110 పత్తి రైతులకు అందించాలని కోరారు.వ్యవసాయ మార్కెట్ల ఆవరణం లో సిసిఐ పత్తి కొనుగోలు చేయడం ద్వారా రైతులకు ప్రభుత్వ ,ప్రైవేటు ట్రెండింగ్ ఒకే చోట అందుబాటులో ఉంటుంది అని అన్నారు, జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు ఉండటం వల్ల అక్కడ కొనుగోలు చేయని పత్తి దిరిగి వ్యవసాయ మార్కెట్ కి తీసుకొని వెళ్ళి విక్రయం చేయాలంటే ఆర్థిక నష్టం తోపాటు అనేక వ్యయప్రయాసలు కి గురివుతున్నారు అని అన్నారు,పత్తి రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు చోరవ చూపి మద్దతు ధర రైతులకు అందించే ప్రయత్నం చేయాలి అని కోరారు. కౌలు రైతులకు రైతు సంఘం పోరాటం ఫలితంగా ఆన్లైన్ నమోదు అవకాశం కల్పించారని అన్నారు, ఖమ్మం జిల్లా లో రెండున్నర లక్షల ఎకరాల పత్తి సాగు చేసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని దిగుబడి తగ్గి ధర పడిపోయి వందల కోట్ల రూపాయలు ఖమ్మం జిల్లా రైతులకు నష్టం వాటిల్లింది అని అన్నారు, పత్తి రైతులు సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అన్నారు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా,సిఐటియు జిల్లా నాయకులు వై విక్రమ్, భూక్యా శ్రీనివాసరావు,వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం అధ్యక్షులు మేరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎర్రా శ్రీనివాస రావు, కార్పొరేటర్ ఎర్రా గోపి, బండారు యాకయ్య,బాబు, ఎర్రా రంజిత్,మల్లిఖార్జున్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు,ప్రతపనేని వెంకటేశ్వర రావు,యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు,బోడేపూడి వీరభద్రం,రంగు హనుమంతచారి,ఊరడి సుదర్శన్ రెడ్డి,కోల్లెటి ఉపేందర్ , మామిండ్ల మధుసూదన్ రెడ్డి, నంది గామ కృష్ణ , చెరుకూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ సంబరాలు విజయవంతం చేయండి

- ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రె వ. పి ఏనోష్ కుమార్



**కల్లూరు నవంబర్ 10 ప్రజాజ్యోతి :** డిసెంబర్ 9 న మున్సిపాలిటీ కేంద్రంలోని లక్కినేని ప్రాంగణంలో నిర్వహించనున్న సెమీ ఐక్య క్రిస్మస్ వేడుకలు విజయవంతం చేయాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి. ఏనోష్ కుమార్ క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు పిలుపునిచ్చారు. సోమవారం ఏఐసీసీ మండల అధ్యక్షులు రెవరెండ్ టీ. ఎబినేజర్ అధ్యక్షతన టీ జీ ఎం వర్షిప్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన సెమీ ఐక్య క్రిస్మస్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఏనోష్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించాలంటే క్రైస్తవులు ఐక్యంగా ఉండాలని సూచించారు. మానవాళిని రక్షించేందుకు జన్మించి శిలువ వేయబడిన ఏసుక్రీస్తు జన్మ రహస్యం ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. మనిషి జీవన శైలిలో కొరవడుతున్న ప్రేమ, శాంతి, సమాధానం ఆవశ్యకతను ఐక్య క్రిస్మస్ వేడుకల్లో అవగాహన కల్పిస్తారని కావున ప్రతి ఒక్కరూ ఐక్య క్రిస్మస్ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి శాంతి సందేశాన్ని అందించడానికి జాన్ వెస్లీ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ వాక్య సందేశం అందించనున్నారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు రెవరెండ్ టి నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజ్, నియోజకవర్గ కన్వీనర్ కెనడి రాజు,ఒనేసిము, దయాకర్, జాన్ పరంజ్యోతి, సంజీవరావు, జీవన్ కుమార్, పిడి దాస్, రాజశేఖర్, థామస్, లూకా, మోజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత కూరగాయల మార్కెట్ నందు నాన్ వెజ్ షాపులను ప్రారంభించిన మిరియాల వెంకటరమణ గుప్తా





**మధిర ప్రజా జ్యోతి** మధిర పట్టణంలో సమీకృత కూరగాయల మార్కెట్ నందు నూతనంగా నిర్మించిన నాన్ వెజ్ (చికెన్, మటన్) షాపులను మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటి బండ్ల సత్యంబాబు ప్రారంభించారు. ఎంతోకాలంగా రోడ్ల పక్కన నాన్,వెజ్ షాపులు పెట్టుకుని ఇబ్బంది పడుతున్న వారికి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ చూపి సమీకృత కూరగాయలు మార్కెట్ నందు శాశ్వతంగా నాన్ వెజ్ మార్కెట్ కోసం షాపులు ఏర్పాటు చేయించారు. షాపుల యజమానులు ఎంతో కాలంగా ఇబ్బంది పడుతుంటే శాశ్వత పరిష్కారం చూపారని ఆనందం వ్యక్త పరుస్తూ మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ షన్ను, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ మొదలగు వారు పాల్గొన్నారు

# రైతులు పండించిన పంటలు కొను గోలు చేయుటకు సిద్ధంగా ఉన్నాం

- మధిర వ్యవసాయ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర మార్కెట్ యార్డ్ పరిధిలో మూడు మండలాల్లో 40 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుటకు కావలసిన సామాగ్రి ప్యాడి క్లీనర్,పట్టాలు, కాటాలు,మ్యాయచర్ (తేమశాతం) మెషిన్ లు పి ఎ సి ఎస్ సీఈఓ లకు,డ్వాక్రా సంఘాలకు ఛైర్మన్ నరసింహారావు మరియు సెక్రటరీ చంద్రశేఖర్ అందజేశారు ఈ కార్యక్రమంలో బండారు నరసింహారావు మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని రకాల పంటలను కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నామని ఏ రకమైన ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తగు జాగ్రత్తలు తీసుకున్నామని మధిర పరిసర ప్రాంతాల్లో ప్రజలు దళారులను మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో తమ పంటలను అమ్ముకోవాల్సిందిగా ఆయన కోరారు.

# ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీ నీ కోల్పోవడం చాలా బాధాకరం

- ప్రముఖ విద్యావేత్త సుశీల విద్యాసంస్థల అధినేత కరివేద వెంకటేశ్వర రావు (కెవి)



**మధిర ప్రజా జ్యోతి** ప్రజా వాగ్గేయకారుడు, తెలంగాణ రాష్ట్రగీత రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణ పల్లె పాటకు, ప్రజా గీతానికి తీరని లోటని ప్రముఖ విద్యావేత్త సుశీల విద్యాసంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు అందెశ్రీ మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి, ఆయన తోటి వాగ్గేయ కారులకు సానుభూతి తెలియజేశారు. కె.వి మాట్లాడుతూ అందెశ్రీ శ్రామిక వర్గం నుంచి ఎదిగిన ప్రజాగేయ రచయిత, ప్రజా పాటకు ఒక ప్రతినిధి, దిక్కార కవి, పాటను ప్రభువుల మెప్పునకు అప్పగించని కవి, పేదరికం భరించిన ప్రజాపాటకు చిరునామాగా నిలిచిన కవి, అరుదైన పాట గాడు అని అన్నారు. మాయమైపోతున్న మనిషిని పట్టుకు రావాలని తపించినవాడు, కొమ్మ చెక్కితే బొమ్మరా కొలిచి మొక్కితే అమ్మరా అని తాత్వికతను చాటినవాడు. తెలంగాణ మట్టి పరిమళాలను, పోరాట గాధలను పట్టి చెప్పిన మట్టి మనుషుల కవి అన్నారు. శ్రమజీవి జీవితం నుంచి ఆవిర్భవించిన ప్రజా గీతా కారుడు అందెశ్రీకి కె.వి విప్లవ జోహార్లు అర్పించారు.

# వీధి కుక్కలు వీర విహారం



**వేంసూరు :నవంబర్ 10 ప్రజా జ్యోతి** మండలపరిధిలో వీధి కుక్కులు వీర విహారం చేస్తున్నాయి దాదాపు అన్నిగ్రామాల్లో ఇదే పరిస్థితి రాత్రి ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కార్తీక మాసం కావటంతో రాత్రి సమయంలో భక్తులు ఇంటికి చేరటానికి చాలా అవస్థలుపడుతున్నారు కుంచపర్తి. మర్లపాడు. కందుకూరు గ్రామంలో మరి ఎక్కువగా ఉన్నాయి, వీటి వలన ద్విచక్రవాహనదారులు పడిపోవడం వంటివి జరుగుతున్నాయి

# మొక్క జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం...

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు...
- ప్రతి రైతు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి...
- మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు...
- మండల వ్యవసాయ అధికారి ఉమా నాగేష్...





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి గుదిమల్ల గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, మండల వ్యవసాయ అధికారి ఉమా నాగేష్ సోమవారం స్థానిక గుదిమల్ల గ్రామంలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో నూతన మొక్కజొన్న కొనుగోలు సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు మాట్లాడుతూ రైతులందరూ కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని, రైతులు పండించే ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రతి రైతు పండించే ప్రతి గింజను కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని మరియు కేంద్రాన్ని నిర్వహించేవారు తేమ అనే సాకులతో రైతులను ఇబ్బందికి గురి చేయవద్దని ఒకవేళ రైతులను ఇబ్బంది చేసినట్లయితే వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవడానికి అయినా ప్రభుత్వం వెనకాడదని వారు అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దు అని, మీ గ్రామంలో ఉండే కొనుగోలు కేంద్రానికి మొక్కజొన్నలు తేవాలని సూచించారు. మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర రైతాంగం బాగుంటేనే మన రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వారి కళ్ళల్లో ఎప్పుడూ ఆనందం ఉండాలని రైతులు పండించే పంటకు క్వింటాకు 2400 రూపాయలు ఇస్తుందని రైతులు ధైర్యాన్ని కోల్పోవద్దని,గత సంవత్సరం కొనుగోలు కేంద్రం లేకపోవడం వలన రైతులు ఇబ్బంది పడ్డారని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి, మార్కొపెట్ ద్వారా ఈ అవకాశాన్ని కల్పించడం జరిగిందని కావున రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రత్యేకంగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గుడిమల్ల వెంకటగిరి గ్రామ నాయకులు రానేరు యాదగిరి, పేరం శ్రీను, పేరం వెంకటేశ్వర్లు, చిన్నబోయిన వెంకటనారాయణ,కందుకూరు వెంకటనారాయణ, సంఘాని వెంకటేష్, కమ్మిశెట్టి గోపయ్య, పటేరు వెంకటేశ్వర్లు, సామినేని తిరుపయ్య, మార్కొఫెడ్ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారి ఆదర్శ్ , రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి




**ముదిగొండ నవంబర్ 10(ప్రజా జ్యోతి)** అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముదిగొండ మండల సొసైటీ చైర్మన్ తుపాకులు ఎలగొండ స్వామి సంతాపం తెలియజేశారు.అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటని పేర్కొన్నారు.అందెశ్రీ పాటతో తెలంగాణ తెలంగాణ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెప్తూ ఉద్యమాన్ని తీవ్రతరం చేశారని రాష్ట్ర సిద్ధించడంలో ఆయన పాత్ర కీలకమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# బైకు బోల్తా... వ్యక్తి మృతి



**ముదిగొండ నవంబర్ 10( ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం వల్లభి,బాణాపురం ప్రధాన రహదారిలో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై ముదిగొండ వైపు వస్తూ ప్రమాదవశాత్తు బైకు పల్టీ కొట్టి రోడ్డుపై పడటంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందిన వాహనదారుడు. ఏపీ రాష్ట్రం గండ్రాయికి చెందిన వ్యక్తిగా గుర్తించిన పోలీసు అధికారులు.

# ఖమ్మం కలెక్టర్ గ్రీవెన్స్ లో కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన కలెక్టర్ గ్రీవెన్స్ లో 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు డివిజన్ పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ ,పరిపాలన అధికారి★ దురుశెట్టి అనుదీప్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.తదనంతరం కార్పొరేటర్ తోట గోవిందమ్మ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బైపాస్ రోడ్డు విస్తరణ, తారకరామా ఆటోనగర్ ఆధునికరణ గోళ్ళ పాడు ఛానల్ ఆధునీకరణలో భాగంగా జిమ్,పార్క్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు,గణేష్ నగర్ రోడ్డు విస్తరణ, డ్రైనేజ్ డివిజన్ పరిధిలోని పలు డ్రైనేజీలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్ లో★ కలిసి అభివృద్ధి సమస్యలపై ఒక వినతి పత్రం ఇస్తూ ప్రజా అవసర నిమిత్తమైన అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా తగు చర్య తీసుకోవాలని సవినయంగా కోరుతూ కార్పొరేషన్ కమిషనర్ కి కూడా ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఈ వినతి పత్రంపై స్పందించి త్వరితగతిన పనులను పూర్తి చేసే విధంగా అధికారులతో పర్యవేక్షణ చేయించి తగు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారని తోట గోవిందమ్మ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు, వంగాల వెంకట్ ,చేతి కృష్ణ, కిషన్ నాయక్,బాబా,నిరంజన్,రవీందర్నత్యం,నవీన్,మహేష్,మధు,వీరేందర్, లింగారెడ్డి, రమణ,ప్రభాకర్,గోపాల్ వీర స్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.